





# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు నంద్యాల
శుక్రవారం| 14 నవంబరు 2025
పేజీలు 8

## కష్టపడిన వారికే సముచిత స్థానం

➲ రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్



మండల, క్లస్టర్ యూనిట్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి ఫరూక్

## ఇమామ్‌లకు ,మౌజన్‌లకు రూ.90 కోట్లు విడుదల

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ ముస్తాక్ అహమ్మద్ మౌలానా


ముస్తాన్ అహమ్మద్ మౌలానా

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్‌లు, మౌజన్ల గౌరవ వేతనాల బకాయిల చెల్లింపు కోసం రూ.90 కోట్లు విడుదల చేసిందని మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ ముస్తాన్ అహమ్మద్ మౌలానా పేర్కొన్నారు.

మిగతా 2లో



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** జ్యోతిర్లింగం, శక్తిపీఠం,గురు పీఠం కలిసి ఉన్న త్రివేణి సంగమ శ్రీశైల క్షేత్రం అని శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ చెన్న సిద్ధారామ పండితారాధ్య శివాచార్య మహా స్వామీజీ అన్నారు. జగద్గురు పీఠం ఆధ్వర్యంలో కర్ణాటక భక్తుల సౌకర్యార్థం రూ.200 కోట్ల వ్యయంతో 350 వసతి గదులు, 500 కంబిలు పెట్టుకున్నందుకు మండపం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

మిగతా 2లో

- జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ చెన్నసిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహా స్వామిజీ
- శ్రీశైలంలో రూ.200 కోట్లతో కర్ణాటక భక్తులకు కంబి మండపం, వసతి గదులకు శ్రీకారం
- పీఠాధిపతితో కలిసి భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

## త్రివేణి సంగమ క్షేత్రం శ్రీశైలం



## ఈనెల 17న కార్తీక కడ సోమవారం

- కాశింతలకు భారీగా తరలిరానున్న భక్తులు
- లక్షమందికి అన్న ప్రసాద వితరణ



### ఉపాధి హామీ పనుల్లో
## వందశాతం లక్ష్యాన్ని సాధించాలి

➲ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా


సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన అన్ని లక్ష్యాలను వందశాతం సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ పనుల పురోగతిపై ఏపీఓలు, ఏపీడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో

## ప్రజా సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించండి

- ప్రతి అర్జీకి సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలి
- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి అర్జీకి సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అన్నారు. గురువారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అంశాలపై వీడియా కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

మిగతా 2లో


వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి

### శ్రీశైలంలో నేడు
## కోటి దీపోత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలంలో నేటి శుక్రవారం సాయంత్రం కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు.తొలిసారిగా శ్రీశైలంలో కోటి దీపోత్సవాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా భారీ ఏర్పాట్లు చేపట్టారు.ప్రధాన ఆలయం ఎదురు గంగాధర మండపం నుంచి నంది సర్కిల్ వరకు ఈ కోటి దీపోత్సవాన్ని నిర్వహించేందుకు

మిగతా 2లో



## రామనామంతో విశ్వయాగంప్రాంగణం

- కనువిందు చేసిన శ్రీరామ పట్టాభిషేకం
- శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి చేతుల మీదుగా నేడు పూర్ణహుతి



# త్రివేణి సంగమ క్షేత్రం శ్రీశైలం

(మొదటి పేజీ తరువాయి)

వాసవి విహార పక్కన గల స్థలంలో శ్రీశైల జగద్గురు పీఠం వారి యాత్ర నివాస్ కంబి మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి,పలువురు పీఠాధిపతులు, సభ్యుల తో కలిసి పీఠాది పతి పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వామీజీ మీడియాతో మాట్లాడు తూరోజురోజుకీ ఆంధ్ర, కర్ణాటక,తెలంగాణ, మహారాష్ట్ర, నుండి నిత్యం భక్తులు రావటం విపరీతంగా పెరుగుతుందన్నారు. వస్తున్న భక్తులకు మంచి వసతి భోజనం కల్పించడంలో భాగంగా శ్రీశైల జగద్గురు పీఠం వారు ప్రభుత్వం చే పొందిన 10 ఎకరాలలో ముం దుగా 5 ఎకరాలలో వాసవి సత్రం 2 పక్కన సుమారు 350 గదుల నిర్మాణం, ఉగాది పండుగ సందర్భంలో కంబి మండపాలతో పాదయాత్రతో నడిచి వచ్చే భక్తుల కోసం సుమారు 500 కంభీలు పెట్టుకునే విధంగా ఒక కమిటీ మండపం, ఒక కళ్యాణ మండపం నిర్మించడం జరుగుతుందన్నారు. త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసి భక్తులందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని స్వామీజీ అన్నారు.

**ఈగలపెంట నుంచి శ్రీశైలానికి రోప్ వే ..ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి :** కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ ఈగలపెంట నుంచి శ్రీశైలానికి రోప్ వే మంజూరైనట్లు త్వరలోనే టెండర్లు జరగనున్నట్లు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. శ్రీశైలంలో భూమిపూజల లో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జగద్గురు పీఠానికి పది ఎకరాల భూమి కావాలని వారు అడిగినట్లు, అందులో ఐదు ఎకరాలు కేటాయించినట్లు మిగతా ఐదు ఎకరాలు




కూడా ఇవ్వనన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలసి ఒకే ప్రాంగణంలో ఉండటం విశేషం అన్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తూ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. దేవస్థానానికి అటవీశాఖ మధ్య భూముల సమస్య ఉందని త్వరలోనే అది పరిష్కారం అవుతాయి శ్రీశైలం క్షేత్రానికి దాదాపుగా 4500 ఎకరాల భూమి వస్తుందని తద్వారా క్షేత్రంలో అభివృద్ధి మరింతగా జరుగుతుందన్నారు. సున్నిపెంట నుంచి శ్రీశైలంకి ఐకాన్ బ్రిడ్జి కూడా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. జగద్గురు పీఠాధిపతి వారు భక్తులకు,శ్రీశైలం మండల ప్రజల కొరకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారని పేర్కొన్నారు. పీఎం,సీఎం సంకల్పంతో భవిష్యత్తులో శ్రీశైలం ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, జగద్గురు పీఠం కమిటీ సభ్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యురాలు గుల్ల గంగమ్మ,టిడిపి మండల ఇన్చార్జి యుగంధర్ రెడ్డి దేవస్థానం అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన వారికే టీడీపీలో సముచిత స్థానం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి పార్టీలో ఎల్లప్పుడు సముచితమైన గుర్తింపు లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఫరూక్ హాజరయ్యారు. టీడీపీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న హుశేని అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇటీవల టీడీపీ అధికారంలోకి రావడానికి పార్టీ అమలుచేసిన క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ కీలకపాత్ర పోషించిందని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యా క్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడంలో ఈ వ్యవస్థ చాలా బాగా పనిచేసిందన్నారు. పార్టీ కోసం రోజువారీగా కష్టపడిన నిజమైన యోధులు ఈరోజుల ఇక్కడ ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ఇది కేవలం పదవి కాదు పార్టీ పట్ల వారి నిబద్ధతకు దక్కిన గౌరవం అన్నారు. పదవులు దక్కిన వారికే కాకుండా పదవులు రాని కార్యకర్తలకు కూడా మంత్రి కీలక సందేశం అందించారు. ఎవరికి పదవులు వచ్చినా రాకపోయినా ఎవరూ నిరాశ పడకూడదని పార్టీలో అందరూ సమానమే అన్నారు. మనందరి లక్ష్యం రాష్ట్రాభివృద్ధి పార్టీ బలోపేతం అన్నారు. ప్రతి కార్యకర్త సహకారం పార్టీకి అత్యంత ముఖ్యమన్నారు. మన ముందున్న తక్షణ లక్ష్యం రాబోయే స్థానిక ఎన్నికలు అన్నారు. టౌన్, ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ప్రతి బూత్‌లో మన అభ్యర్థులను గెలిపించడానికి అందరూ కలిసికట్టుగా సమన్వయంతో కృషి చేయాలన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ నూతనంగా ఎన్నికైన మండల, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యుల చేత పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తామని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఫయాజ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొట్టాల శివనాగిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు ఏవి ఆర్ ప్రసాద్, రామచంద్రరావు, తాతిరెడ్డి తులసిరెడ్డి, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్‌రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ ఇలియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న కార్తీక కడ సోమవారం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో వకుళానది ఒడ్డున వెలసిన కాశింతల క్షేత్రం కాశీకి ప్రతిరూపంగా ఖ్యాతి కెక్కింది. ఈ క్షేత్రంలోని కాశీవిశ్వేశ్వరుడిని కోరిన కోరికలు తీర్చే స్వామిగా భక్తులు భావిస్తున్నారు. కాశీ నుంచి తెచ్చిన విగ్రహం కావడంతో ఈ క్షేత్రం కాశింతలగా ప్రసిద్ధి చెందింది. క్షేత్రానికి ఎదురుగా గళగళ పారే వకుళానది భక్తులకు కనువిందు కలిగిస్తున్నది. దీక్షలు స్వీకరించిన వారు వేకువ జామునే క్షేత్రానికి చేరుకుని స్నానాలు ఆచరిస్తూ భక్తిని చాటుతున్నారు. క్షేత్రానికి దైవదర్శనార్థం వచ్చిన భక్తులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ మధురాను భూతులను పొందుతున్నారు. కాశీవిశ్వేశ్వరుని ఆలయానికి ఎదురుగా ఉన్న వనం కార్తీక మాసంలో భక్తులతో కళకళ లాడుతుంది. ఈనెల 17న కార్తీక కడ సోమవారం సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీక కడ సోమవారం రోజున కొన్ని గంటలపాటు క్షేత్రం జనసంద్రంగా ఉంటుందనడానికి ఎత్తు నుంచి వీక్షిస్తే భక్తులు చీమల దండుగా కనిపిస్తారంటే భక్తుల సంఖ్య ఏమేరకు ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. భారీగా తరలివచ్చే భక్తులు కాశీవిశ్వేశ్వరుడిని దర్శించేం దుకు భారీ క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షమందికి క్షేత్రానికి ఎదురుగా ఉన్న వనంలో అన్న ప్రసాద వితరణ చేస్తుండటతో నిర్వాహకులు వారం ముందు నుంచే ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 50 మందితో కోలాటం ఏర్పాటుచేస్తున్నట్లు నిర్వాహ కులు మహాలక్ష్మి సంస్థల అధినేత ఇంజేటి రంగేశ్వరరెడ్డి తెలిపారు. 33సంవత్సరాలుగా ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని కాశింతలక్షేత్రంలో కార్తీక కడ సోమవారం అందరి సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నామన్నారు. ప్రతి ఏటా సుమారు లక్షమందికి భక్తుల సహకారంతో అన్నప్రసాద వితరణ చేస్తున్నామన్నారు. భక్తులు కాశింతల క్షేత్రంలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని రంగేశ్వరరెడ్డి కోరుతున్నారు. ఇదిలా ఉండగా వాహనాలన్నింటికి అనుమతి ఇస్తే జాతీయరహదారి నుంచి క్షేత్రానికి వెళ్లేదారిలో భక్తులకు ఇబ్బంది కలిగే అవకాశ ముండటంతో జాతీయరహదారి సమీపంలో వాహనాలను నిలిపివేసేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ యుగంధర్ గురువారం ఏర్పాట్లను వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కింగ్ ప్లేస్ పరిశీలించారు అలాగే క్షేత్రము వద్ద ఏర్పాట్లను పరిశీలించి ఆలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వనం వద్ద భోజనాలు ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించి నిర్వాహకులు రంగేశ్వర్ రెడ్డికి సూచనలు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి సమస్య రాకుండా కార్తీక కడ సోమవారాన్ని పురస్కరించుకుని కాశింతల క్షేత్రంలో భారీ బందోబస్తును ఏర్పాటుచేస్తున్నట్లు డిఎస్పి ప్రమోద్, పట్టణ సీఐ యుగంధర్ తెలిపారు.

# 15న రామలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని జొన్నగిరి గ్రామంలోనే శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 15వ తేదీన ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీంతో గురువా రం ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులు పాటు వివిధ రకాల పూజలు నిర్వహించి 15వ తేదీన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వీటికి కావలసిన ఏర్పాట్లను గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు పూర్తి చేశారు. ఇప్పటికే గ్రామంలో బంధుమిత్రుల సందడి ఏర్పడింది.

# ఇమామ్‌లకు, మౌజన్‌లకు రూ.90 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇమామ్‌ల వేతనం నెలకు రూ.10 వేలు, మౌజన్ల వేతనం రూ.5 వేలు గత ఏడాది ఏప్రిల్, మే, జూన్, ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు మొత్తం రూ.90 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌ల పరిష్కారంపై సిఎం కార్యాలయం నుండి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అధికారులందరు పిజిఆర్ఎస్‌లో ప్రతిరోజు లాగిన్ అయి ఎట్ టూ వ్యూ అర్జీలు లేకుండా చూడాలన్నారు. హడావిడిగా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లే సమయంలో పరిష్కరించాలని చూసినట్లయితే ఖచ్చితంగా ఇంప్రాపర్‌గా రెడ్రెస్సల్ చేస్తారని తద్వారా మరల రీ ఓపెన్ అవుతాయన్నారు. రీ ఓపెన్ శాతం అనేది 0 ఉండాలని, అలాగే ఇంప్రాపర్ రెడ్రెస్సల్ అసలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేరుగా అర్జీదారులతో హెచ్ఓడిలు మాట్లాడాలని, స్వయంగా ఎండార్స్‌మెంట్ మీరే పంపాలని చెప్పినప్పటికీ మార్పు రాలేదని ఇక నుండి ఇలా చేయకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పిఆర్ఎస్ గ్రీవెన్స్‌లను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ తహశీల్దార్లు, సర్వేయర్లను ఆదేశించారు. ఇంటి పట్టాల కోసం చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్‌లు, తహశీల్దార్‌లను ఆదేశించారు. ముఖ్యంగా ఆదోనిలో వెరిఫికేషన్ చేయాల్సిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బిఎల్ఓల వారిగా సమీక్ష నిర్వహించుకుని మ్యాపింగ్‌లో పురోగతి తీసుకురావాలని కర్నూలు కమీషనర్‌ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి నూరుల్ కమర్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓలు సందీప్ కుమార్, భరత్ నాయక్, అజయ్ కుమార్, కర్నూలు కెఎంసి కమీషనర్ విశ్వనాథ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి దీప్తి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో వందశాతం లక్ష్యాన్ని సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్ నుంచి ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ నుంచి డ్వామా పిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని విభాగాల్లో ఉపాధి హామీ పనులు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తపల్లి, బండిఆత్మకూరు, ఆళ్ళగడ్డ మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించాయని పేర్కొన్నారు. ప్రతి మండలంలో కనీసం వెయ్యి కుటుంబాలకు వందరోజులు ఉపాధి కల్పిస్తే జిల్లాకు కేటాయించిన మొత్తం లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు. పల్లె పండుగ పనులలో భాగంగా గోకులం, సోక్‌పిట్స్ వంటి పనుల్లో ఉయ్యాలవాడ, కొత్తపల్లె, ఆళ్ళగడ్డ, శిరివెళ్ళ మండలాలు తక్కువ పురోగతి సాధించాయని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. 5వేల పిట్స్ మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. ఇందులో డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల, రుద్రవరం, కొత్తపల్లి, నందికొట్కూరు, ఆత్మకూరు మండలాలు వెనుకబడ్డాయని పేర్కొన్నారు. హార్టికల్చర్ పనుల్లో కూడా కేటాయించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీశైలంలో నేడు కోటి దీపోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ముమ్మరంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

**శ్రీశైలంలో తొలిసారిగా కోటి దీపోత్సవం -దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు :** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలంలో తొలిసారి కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్ఠా త్మకంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేశ్ నాయుడు అన్నారు. గురువారం అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు మురళీధర్,సీఎస్ఓ శ్రీనివాసరావు,ఈఈ నరసింహారెడ్డి, ఏఈఓ స్వాములు,శ్రీశైల ఎడిటర్ అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రామనామంతో విశ్వయాగంప్రాంగణం

**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్, ప్రతినిధి :** శ్రీకృష్ణకాల చక్రం విశ్వ యాగంలో భాగంగా 13వ రోజు శ్రీరామపట్టాభిషేకం కనులవిందుగా గురువారం శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిచేతుల మీదుగా నిర్వహించారు. విశ్వ యాగం 14వ రోజు గురువారం ఎమ్మిగనూ రు రివర్స్ కాలనీ మైదానంలో అశేష భక్తజనంలో యాగాలను వైభవంగా చేపట్టారు. యాగ మండపాల చెట్టు కలస ప్రదక్షిణలు చేపట్టారు.. సాయంత్రం వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య శ్రీ రాముల వారి పట్టాభిషేకాన్ని ఘనంగా చేపట్టారు. ఎమ్మిగనూరులో 14 రోజులుగా పురవీధులన్నీ వేదన మంత్రం పురవీధులన్నీ వేదన మంత్రం ఉ చ్చారుల తోవచ్చారులతో పులకించిపోయి పోయింది. శ్రీరామ నామం పరుస్తూ భక్తిజనులు పట్టాభి షేకం చేసిన శ్రీరామచంద్ర మూర్తులను దర్శించుకున్నారు. అశేషంగా తరలివచ్చిన భక్తుల కు యాగం నిర్వాహకులు శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆశీస్సులు అందించారు శుక్రవారం చివరి రోజు విశ్వ యాగం పూర్ణాహుతితో ముగుస్తుంది. సాయంత్రం శ్రీకృష్ణ కళ్యాణము నిర్వహించడం జరుగుతుంది.



# విద్యార్థులు భక్త కనకదాసును ఆదర్శంగా తీసుకోవాలి



**హొళగుంద,మేజర్ న్యూస్:** విద్యార్థులు భక్త కనకదాసును ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ భరత్ అన్నారు. భక్త కనకదాసు 538 జయంతిని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించగా గెలుపొంది విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతి ప్రధానం చేశారు. అంతకుముందు భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలువేసినివాళులు అర్పించారు కార్యక్రమంలో సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ మాట్లాడుతూ విద్యార్థులు మహానీయుడు శ్రీ భక్త కనకదాసు ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులు ఈ సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు.డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమైన దశని మన ఇంటర్మీడియట్ లోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని తల్లిదండ్రులకు కళాశాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అందరు కూడా సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాధసి కురువ సంఘం నాయకులు కొగిలతోట శేషప్ప, డాక్టర్రామాంజి,ఈసా,చిదానంద,ఈరప్ప,పంపాపతి,దిడ్డి వెంకటేష్,కాకిపకీరప్ప,కృష్ణయ్య,జాకిర్, లక్మన్న,మంజు,సీఐటీసీ నాగరాజ్, గర్జప్ప, ఆనంద్, కృష్ణ వేణు,ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్, సంఘం నాయకులు గిరి,గాదిలింగప్ప,మల్లయ్య, ,రాంకోటి, తదితరులు పాల్గొన్నారు.

# కనపడని ప్రభుత్వ పంట కొనుగోలు కేంద్రాలు

**-ప్రారంభమైన మొక్కజొన్న, వరి పంట కోతలు -ప్రకటనలకి పరిమితమైన మద్దతు ధరలు**

**-ఆచరణలో మధ్య దళారులదే హవా**



మాట్లాడుతున్నరైతు సంఘం నాయకులు రామచంద్రుడు

**చాగలమరి,మేజర్ న్యూస్ :** మొక్కజొన్న, వరి పంట కోతలు ప్రారంభమై ప్రభుత్వ పంట కొనుగోలు కేంద్రాల జాల కనబడడం లేదని రైతుసంఘంనాయకులు రామచంద్రుడు బాల వెంకట్ లు తెలిపారు. గురువారం వారు మండలంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మద్దతు ధరలు ప్రకటనలకే పరిమితమయ్యే అన్నారు.మధ్య దళారుల చేతుల్లో ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందన్నారు. రైతులను నిలువున మధ్య దళారులు దోచుకుంటున్నారన్నారు.ఓటు వేసి గెలిపించుకున్న ప్రజా ప్రతినిధులు. రైతులకు అందుబాటులో లేరన్నారు. ప్రభుత్వం ఇకనైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారా లేదా అన్నది అధికారులు, ప్రభుత్వాలువెంటనే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పేరుతో రైతులకుఆశలు పెట్ట వద్దన్నారు.

# కార్తీక దామోదర లక్ష దీపోత్సవం



మాట్లాడుతున్న ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** కార్తీక దామోదర మాసాన్ని పురస్కరించుకొని ఇస్కాన్-అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో పూజ్యశ్రీ రూపేశ్వర చైతన్యదాస్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదిన పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ రఘునందన సేవాక దాసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూశాఖ మాజీ మంత్రి కేఈ.కృష్ణమూర్తి, మాజీ మంత్రి కేఈ.ప్రభాకర్, కాల్వబుగ్గ శివసాయిబాబా, పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబులు హజరౌతారన్నారు. కావున కుటుంబ సమేతంగా లక్ష దీపోత్సవంలో ప్రజలు పాల్గొనాలని మాజీ ఎంపిపి ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్, మాజీ జడ్పిటిసి ఎల్ఈ.పుష్పావతిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వలసల పట్ల అవగాహన- సిఐ

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** గ్రామాల ప్రజలు వలసలు వెళ్లే సమయంలో నియమాలను పాటించాలని ఆస్పరి సిఐ గంగాధర్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ఇంట్లో విలువైన వస్తువులు, డబ్బులు, బంగారు నగలు ఉంచరాదని, ధాన్యం, ఏవైనా వస్తువులు ఉన్నట్లయితే సాధ్యమైనంత వరకు ఇంట్లో ఒకరైనా కాపలాగా ఉంచాలన్నారు. పగటి సమయంలో ఊరులోకి కొత్త వ్యక్తులు ఎదైనా వ్యాపారమంటూ వచ్చినా వారిని అనుమానించేలా ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## బాధిత కుటుంబానికి ఏజిబి బ్యాంక్ రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత



ఎం.ప్రసాద్ కి చెక్ అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ అన్వర్ బాషా

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోనిమాసా పేట గ్రామానికి చెందిన ప్రసాద్ కు గార్గేయపురం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అన్వర్ భాష రెండు లక్షల ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా చెక్ ను అందజేశారు.ప్రసాద్ భార్య ఎం మునెమ్మ గార్గేయపురం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ఖాతాతో పాటు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబివై) కింద సంవత్సరానికి రూ. 436 రు ఇన్సూ రెన్స్ కొరకు చెల్లిస్తూ ఉండెను. ఇటీవల మునెమ్మ ఇటీవల గుండెనొప్పితో మృతి చెందడం జరిగింది..నామినిగా ఉన్న భర్త ప్రసాద్ కి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరుపున రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్ ను అందజేసినట్లు మేనేజర్ అన్వర్ భాష తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి బ్యాంకు సేవలను అందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ రియాజుద్దీన్, ఎస్ఎస్ టి సంస్థ పీడీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాయ్స్ హాస్టల్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



హాస్టల్ ను తనిఖీ చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ హరి గోపాల్, ఎంపీడీవో నూర్జహాన్, తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంఈఓ శోభా వివేకవతి లు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల మౌలిక వసతులైన మరుగుదొడ్లు, స్నానగదులు, వసతి సౌకర్యాలు, ఆహారం, పాఠశాల వాతావరణం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ హరి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి వారము హాస్టల్‌ను శుభ్రంగా ఉంచాలన్నారు. ఆహార నాణ్యత, సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులు, వార్డెన్‌తో అన్నారు. ఎంఈఓ శోభా వివేకవతి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తుందన్నారు. హాస్టల్ సదుపాయాలను మరింత మెరుగుపరచేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, బోధన సిబ్బంది, హాస్టల్ వార్డెన్‌లు పాల్గొన్నారు.

# నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

**కోడుమూరు, మేజర్ న్యూస్ :** కోడుమూరు, వర్కూరు గ్రామాల్లోని హంద్రీ నదిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. హంద్రీ నుండి ఇసుకను ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా పోతుగల్లు వైపు తరలిస్తుండగా ముడుమలకుర్తి విఆర్ఓ సూరిబాబుకి వచ్చిన సమాచారం మేరకు నాలుగు ట్రాక్టర్లను ఆపడానికి ప్రయత్నం చేయగా అందులో రెండు ట్రాక్టర్ల ఇద్దరు డ్రైవర్లు పారిపోయారు. ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను పట్టుకొని, నాలుగు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. దీనిపై ట్రైనింగ్ ఎస్ఐ వి మణికంఠ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శింగరాజుపల్లెలో పిచ్చికుక్క స్వైర్వ విహారం

**– 20 గేదెలకుపైగా గాయపరిచిన పిచ్చికుక్క**

**– పట్టించుకోని అధికారులు**



పిచ్చికుక్కతో గాయపడిన గేదెలు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శింగరాజుపల్లె గ్రామంలో పిచ్చికుక్కలు గత వారం రోజుల నుంచి స్వైర విహారం చేస్తున్నాయి. పంచాయతీ అధికారులు, మండల అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో దాదాపు 20కిపైగా గేదెలు, లేగదూడలు, ఎద్దులను పిచ్చికుక్క గాయపరిచింది. పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. గ్రామంలో బుధవారం రాత్రి ఆరుబయట ఉన్న మూడు గేదెలను, రెండు లేగదూడలను, 2 ఎద్దులను ఇష్టం వచ్చినట్లు రక్తస్రావంతో గాయపరిచింది. గత రెండు రోజుల క్రితం మరో 5 గేదెలను పిచ్చికుక్క గాయపరిచింది. ఒక పిచ్చికుక్కను గ్రామస్థులు మట్టుబెట్టినప్పటికీ మరో కుక్కకు పిచ్చిపట్టి కనబడిన గేదెలను, ఆవులను గాయపరుస్తుంది. దీంతో గ్రామంలో పశువుల యజమానులు, ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో నిద్ర లేకుండా ప్రజలు గడుపుతున్నారు. రాత్రి సమయంలో ఆ పిచ్చికుక్క ఆరుబయట ఉన్న పశువులను, గేదెలను కాటువేస్తుంది. ఈ పిచ్చికుక్కల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పిచ్చికుక్క కరిచిన గేదెలకు వ్యాక్సిన్ కూడా అరకొరగా అందుబాటులో ఉంది. ఈ విషయమై పశువైద్యాధికారి అశోక్ కుమార్‌ను అడుగగా గాయపరిచిన వాటన్నింటికీ క్రమం తప్పకుండా మూడు డోస్‌లు వ్యాక్సిన్ వేయాలని అన్నారు. తమ వద్ద ఉన్న వాటితో ఫస్ట్ డోస్ వేశామని, జిల్లా కేంద్రం నుంచి వ్యాక్సిన్ తెప్పించి గాయపరిచిన ప్రతి గేదెకు, పశువులకు వ్యాక్సిన్లు వేయనున్నట్లు తెలిపారు. ఇప్పిటికైనా మండల అధికారులు స్పందించి శింగరాజుపల్లె గ్రామంలో కుక్కలు లేకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో విస్తృత తనిఖీలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన పేలుళ్ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహించినట్లు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ నగరంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముం దస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఆర్టీసి బస్టాండ్, నెలల తరబడి బైక్‌లు, కార్లు పార్కింగ్ చేసిన ప్రదేశాలలో పార్సిల్ రవాణా కార్యాలయంలో తనిఖీలు చేశామన్నారు. కర్నూలు నగర సిఐలు నాగరాజారావు, మన్సూరుద్దీన్, 4వ పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, పోలీసు జాగీలాలతో కలిసి ఆర్టీసి బస్టాండ్‌లోని అను మానితుల ప్రయాణికుల బ్యాగులు, బస్టాండ్ పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టామ న్నారు. అనుమానితుల కదలికలు, పార్సిల్ కార్యాలయంలో లగేజీలపై ప్రత్యే నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు.అనుమానితవ్యక్తులు కనిపిస్తే 112, 100 కుసమాచారం ఇవ్వాలన్నారు.





# ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు సాధించిన సీఎంఎస్ కళాశాల

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సీఎంఎస్ జూనియర్ కళాశాలలో ఈ విద్యాసంవత్సరంలో మెడికల్, ఇంజనీరింగ్‌లలో సీట్లు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ మునిశేఖర్ అభినందించారు. ఈసందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ 2021-22లో స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం సాధారణ విద్యార్థులతో, సాధారణ ఫీజులతో అసాధారణ ఫలితాలు సాధించడమే కాకుండా ఈవిద్యాసంవత్సరం ప్రముఖ కళాశాలల్లో మెడికల్ విభాగంలో హరినాయక్, యశశ్విని, 10మంది విద్యార్థులు సీట్లు సాధించారన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో చంద్రశేఖర్, ఉమేశ్, రితికేశ్, ఫాతిమా, అక్షయతో పాటు 50మంది విద్యార్థులు ఉచిత సీట్లు సాధించారన్నారు. ఈఫలితాలను సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీ మోజు తీరలేదా..!

**– తొలగించని జగన్ బొమ్మ నవరత్నాలు లోగో**

**-వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంకు మార్చని వైనం – పట్టించుకోని అధికారులు**



తొలగించని జగన్ బొమ్మ లోగో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం పేరు ,



తొలగించని జగన్ బొమ్మ, నవరత్నాలు లోగో

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్ర భవనాలకు నవరత్నాలు మధ్యలో జగన్ బొమ్మతో లోగో ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం అయిపోయినప్పటికీ మండల వ్యవసాయ అధికారులకు మాత్రం వైసీపీపై మోజు ఇంకా తీరాలేదేమో, వైసీపీ సేవలోనే తరిస్తున్నారు. అందుకు నిదర్శనం కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన అనంతరం ప్రభుత్వ కార్యాలయల్లో జగన్ ఫోటోలు, భవనాలపై ఉన్న పేర్లు, బొమ్మలు తొలగించాలని ఉత్తర్వులు జారి చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఉన్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను, రైతు సేవా కేంద్రాలుగా పేరు మార్చింది కానీ పత్తికొండ పట్టణంలో ఉన్న ఒకటి, మూడవ రైతు భరోసా కేంద్రాల పేరు ఇంతవరకైనా లోగో, జగన్ బొమ్మ తొలగించలేదు. ఇప్పటికీ అలాగే దర్శనమిస్తున్నాయి. రైతు భరోసా పేరు మార్చకుండా, జగన్ బొమ్మ, నవరత్నాలు లోగో తొలగించకుండా భవనాలపై ఉన్న పేర్లు ఇప్పటికీ అలాగే దర్శనమిస్తున్న వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు




క్రీడాకారులను అభినందిస్తున్న కరస్పాండెంట్ ఫయాజ్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలులో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ షేక్.ఫయాజ్ అభినందించా రు. హైదరాబాద్ స్కూల్ తరపు నుండి గోల్డ్-2,సిల్వర్-2, బ్రాంచ్-6 సాధించారని తెలిపారు. అందులో కేశవ్, నేహాలు గోల్డ్ మెడల్, తోసిఫ్, అజీజ్‌లు సిల్వర్ మెడల్స్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారన్నారు. పతకాలను సాధించిన క్రీడాకారులను కరస్పాండెంట్ అభినందిస్తూ ఈ నెల 15, 16వ తేదీల్లో కాకినాడలో జరిగే స్టేట్ లెవెల్ కాంపిటేషన్‌లో కూడా చక్కగా ఆడి తమ పాఠశాల, తల్లిదండ్రులకు, కోచ్ వెంకటేశ్వర్లుకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపల్ రాఘవ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు


**-కొరడా ఝులిపించిన టిపిఓ అధికారులు**



అనుమతి లేకుండా చేపడుతున్న నిర్మాణాన్ని తొలగిస్తున్న సిబ్బంది

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే మాత్రం చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోనిశిల్పాఎస్టేట్, రాఘవేంద్ర కాలనీ, ఎస్ఎంటి కాలనీ పరిధిలో అనుమతులు లేకుండాచేపడుతున్ననిర్మాణాలను మున్సిపల్ సిబ్బంది ద్వారా కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనాగానీ భవన నిర్మాణాలు చేపట్టాలంటే కచ్చితంగా మున్సిపాలిటీ ద్వారా అనుమతులు తీసుకోవాల్సిందే అన్నారు. నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడితే మాత్రం సహించేది లేదన్నారు. గృహ నిర్మాణదారులు అనుమతుల కోసం దరఖాస్తు తీసుకుంటే వెంటనే అనుమతులు ఇవ్వడం జరుగుతాయన్నారు. చాలావరకు అక్రమ నిర్మాణాలను గుర్తించామని వాటిని కూడా తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తా



ఎమ్మెల్యే ని సన్మానిస్తున్న రంగస్వామినాయుడు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్లలో టీడీపీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా గోనెగండ్ల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జిగా ఎంపికైన రంగస్వామినాయుడు అన్నారు. గురువారం గోనెగండ్ల క్లస్టర్ ఇన్చార్జిగా నియమించడంతో రంగస్వామి నాయుడు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిని పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ, బీవీ జయ చనాగేశ్వరరెడ్డి తన కష్టాన్ని గుర్తించి ఈ పదవి అప్పగించారని పార్టీలో అందరి నాయకులను కలుపుకొని వెలతానని అన్నారు. బేతాలబడేసా, నజీరాసాహెబ్, వ హల్ రహంతుల్లా, రాంపురం రఫీక్, అడ్వకేట్ చంద్రశేఖర్, రమేష్నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలి

**– ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి**

**– మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు**



క్లస్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

**ఆదోని, మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ సత్తా చాటాలని, ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జీ మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. గురువారం టీడీపీ బూత్, క్లస్టర్ యూనిట్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు, ఎంపి బస్తిపాటి నాగరాజు, ఏపి సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, ఏపి రాష్ట్ర కురువల కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పలు పాల్గొన్నారు. అనంతరం వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండావిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రజల మనస్సుల్లో నిలిచిన పార్టీ అని, మనందరం ఒకే కుటుంబమన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం, ప్రతి బూత్ ఒక చోట, ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పనిచేసి టీడీపీ సత్తా చాటాలన్నారు. మహానేత నందమూరి తారక రామారావు స్ఫూర్తి ప్రతి కార్యకర్తల్లో ప్రజాసేవ పట్ల అంకితభావాన్ని రగిలిస్తోందన్నారు. ఒక సైనికుడిలా పనిచేస్తే టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. అనంతరం వారు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, ఏపి హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరేకల్లు రామకృష్ణ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు వాల్మీకి తిమ్మప్ప, మండల అద్యక్షుడు శివప్ప, ఎల్లెల్సీ చైర్మన్ రామస్వామి, జిల్లా మైనార్టీ నాయకులు బాష, శ్రీకాంత్‌రెడ్డి, పాడేగల్ అయ్యన్న, రంగస్వామి నాయుడు, సాదికాబేగం, రాజేశ్వరి, యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, సిద్ధార్థ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి తోపాటు కార్యకర్తలు, బూత్ క్లస్టర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సిఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.34,19,232లు విలువైన చెక్కులను డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఆరోగ్య సంబందిత చికిత్సల కోసం మంజూరైన చెక్కులు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రత అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందేలా మా కృషి కొనసాగుతుందని, ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెదేపా మండల, గ్రామ కమిటీల ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ నియోజకవర్గ తెదేపామండల మరియు గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం సాయంత్రం స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి జెండా ఆవిష్కరణ చేసి స్వర్గీయ ఎన్టీఆర్, స్వర్గీయ భూమా నాగిరెడ్డి,శోభారాగిరెడ్డి దంపతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బ్లాస్ట్ లో మరణించిన వారికి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తాలూకాలోని కొంత మంది వైసిపి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి అవసరం లేని మాటలు మాట్లాడుతున్నారని వాటిని కట్టిపెట్టి ప్రజలకు ఉపయోగపడే పనిలోపట్ల శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆళ్లగడ్డ తాలూకాలో నేను మాట ఇచ్చిన ప్రకారం 5000 ఉద్యోగాలు ఇప్పిస్తానని తెలపడం జరిగింది ఇప్పటికే చాలామందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, సోలార్ ప్లాంట్ కూడా ఆళ్లగడ్డ ప్రజల కోసం తీసుకొని వచ్చామని ఇంకా ఎన్నో కంపెనీలు ఆళ్లగడ్డకు తీసుకొని వస్తామని నిరుద్యోగ యువతీ యువకులకు, జాబ్ లు వచ్చే లాగా చూసుకుంటామనిఎమ్మెల్యే అఖిలప్రియహామీ ఇచ్చారు. తెదేపాకార్యకర్తలకు అండగా భూమా కుటుంబం తెదేపా ప్రభుత్వం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం మండల గ్రామ తెదేపా కమిటీల ప్రమాణ స్వీకారం ఆమెచేతుల మీదుగా జరిగింది.

# తుఫాన్ బాధిత కౌలు రైతులకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం

**– రైతన్న కష్ట సుఖాల్లో తాను ముందుంటాను**

**– ప్రముఖ వ్యాపార వేత్త గొల్ల రాజేష్**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మొంథాతుఫాన్ బాధిత కౌలు రైతులకు ప్రముఖ వ్యాపార వేత్త గొల్ల రాజేష్ రూ.3 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. నంద్యాల వాసి, ప్రముఖ వ్యాపార వేత్త గొల్ల రాజేష్ వ్యాపార రీత్య నంద్యాలలో అందుబాటులో లేనప్పటికీ నంద్యాలలో వరదల వల్ల నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని సదుద్దేశ్యంతో ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం స్థానిక వివేకానంద ఆడిటోరియంలో సాగునీటి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, రామకృష్ణా విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్క్, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆకుమళ్ల రహీంలు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన కౌలు రైతులకు నేనున్నాయని ముందుకు వచ్చిన గొల్ల రాజేష్‌ను అభినందించారు. కౌలు రైతులకు అండగా వారికి ఆత్మస్థైర్యాన్ని పెపొందించే విధంగా రాజేష్ సహాయం అభినందనీయమని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని ఇతర వ్యాపార వేత్తలు కౌలు రైతులను ఆదుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కష్టపడి పండించిన పంట నీటిపాలై కౌలు రైతులు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. వారికి నేనున్నానంటూ తనవంతు సేవగా రూ. 3 లక్షలు అందించడం రాజేష్ సేవా దృక్పదానికి నిదర్శనమని అన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ సొంత వాళ్లే సహాయ నిరాకరణ చేసే రోజుల్లో కౌలు రైతులను ఆదుకునేందుకు ముందు వచ్చిన రాజేష్ ఆర్థిక సహాయంతో రైతుల్లో మనో ధైర్యం నింపేందుకు దోహదపడుతుందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు ముందుకు రావాలని అన్నారు. ఆకుమళ్ల రహీం మాట్లాడుతూ వరదల్లో నష్టపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కౌలు రైతుల పరిస్థితిని గమనించి ఒక్కొక్కరికి రూ. 3 వేల చొప్పున 100 మందికి రూ. 3 లక్షలు అందించడంతో కౌతు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



# తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని జి.ఎం.ఆర్ ఫంక్షన్‌హాల్ నందు గురువారంనాడు నూతన మండల, గ్రామ కమిటీలు, బూత్, క్లస్టర్ ఇంచార్జిల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మల్లెల రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారికి మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి శుభాకాంక్షలను తెలియజేశారు. అలాగే వారి ఆదేశాల మేరకు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడిన వారిని మరిచిపోదని పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీని నమ్ముకొని అధికారంలోకి వచ్చేంత వరకు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీ జెండాను మోసిన సామాన్య కార్యకర్తలు సైతం గుర్తించి వారికి సముచితస్థానాన్ని కల్పిస్తున్నామని నేడు బనగానపల్లె పట్టణంలో ప్రమాణస్వీకారం చేస్తున్న వారంతా పార్టీ కోసం కృషిచేసిన వారేనని తెలిపారు. బాధ్యతాయుతంగా తమకు


ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

అప్పజెప్పిన బాధ్యతలను పూర్తి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు మల్లెల రాజశేఖర్ గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, బనగానపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మెన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, దూదేకుల కార్పోరేషన్ డైరెక్టర్ ఖాసీం, రాయలసీమ సలాం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం

**-అట్టహాసంగా పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారం**
**-పార్టీ బలోపేతానికి కృషి చేయాలి :- ఎమ్మెల్యే బీవీ**


కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు సంపూర్ణ విజయం సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో మండల క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కమిటీల ప్రమాణస్వీకారం అటాసంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియమించిన కమిటీలతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలు సోషల్ మీడియా వేదికగా ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం సీట్లు టిడిపి అభ్యర్థులే గెలిచేలా పార్టీ శ్రేణులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహేష్, మండల కన్వీనర్లు ఖాసీం వలీ, కేటీ వెంకటేష్, తిరుపతయ్య నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో వచ్చే అర్జీల సమస్యలు పరిష్కరించండి

**-డిప్యూటీ సీఈవో ఈ.వి సుబ్బా రెడ్డి**

**గడివేముల , మేజర్ న్యూస్ :** గడివేముల మండల పరిషత్ కార్యాలయము నందు గురువారం నాడు ఎంపీడీవో వాసుదేవ గుప్త ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో మరియు వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఈవో ఈ.వీ సుబ్బారెడ్డి, తహసిల్దార్ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పలు రకాల సమస్యలతో సోమవారం నాడు జరిగే ప్రజా



దర్బార్ లో గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఈ సమావేశంలో తెలిపారు. వచ్చిన అర్జీదారులతో వాటి సమస్యను తెలుసుకోవాలని అన్నారు. సమస్యలు పరిష్కారం కాకుండా రద్దుచేసిన అర్జీలను మరి ఒకసారి పరిశీలించి సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలపై పరిష్కారం అయినవి పరిష్కారం కాకుండా రద్దు చేసినవి నివేదికను మాకు అందించాలని డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తెలిపారు. మాకు అందించిన పెండింగ్లో ఉన్న ప్రజా దర్బార్ అర్జీలను మరియు సమస్య పూర్తయిన అర్జీలను మేము ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్తామని ఈ సమావేశంలో డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో టిడిపి కమిటీలు కీలకపాత్ర వహించాలి

**కోడుమూరు, మేజర్‌న్యూస్ ః**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కమిటీలు కీలకపాత్ర వహించి మన అభ్యర్థులను మెజార్టీ స్థానాల్లో గెలిపించేటట్లు చూడాలని కోడుమూరు ఎమ్మెల్యే బి దస్తగిరి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని తెదేపా కమిటీలతో గురువారం స్థానిక స్నేహ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెడిసిసిబి ఛైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ పటిష్టతకు టిడిపి కమిటీలు రాజీలేని పోరాటం చేయాలన్నారు. తెదేపాని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పనిచేయాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడాలని, ప్రజలకు అండగా నిలవాలని నూతన కమిటీలకు సూచించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల క్లస్టర్ యూనిట్, గ్రామ బూత్ కమిటీల నూతన కార్యవర్గాన్ని నియమించిందన్నారు. ముందుగా తెదేపా జెండాను ఎగురవేశారు. అనంతరం కొత్తగా ఎన్నికైన 4మండలాల అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేశారు. గూడూరు, కోడుమూరు అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల సభ్యులు తమతమ బాధ్యతలను స్వీకరించి ప్రతిజ్ఞ చేశారు. కోడుమూరు మండల కన్వీనర్ అనుగొండ రామకృష్ణ రెడ్డి, పట్టణ అధ్యక్షులుగా గంగాధర్ నాయుడు, కర్నూలు మండల కన్వీనర్ బుర్రా వెంకటేశ్వర్లు, సి బెళగల్ కన్వీనర్ చంద్రశేఖర్, గూడూరు మండల కన్వీనర్‌గా కె సురేష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి ఛైర్మన్ కెఈ మల్లికార్జునగౌడ్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఎల్లప్ప నాయుడు, చేనేత మండల అధ్యక్షులు చేనేత భాస్కర్, తెదేపా నాయకులు రవీంద్రగౌడ్, గోపాల్ నాయుడు, లద్దగిరి సొసైటీ అధ్యక్షులు పట్టే కృష్ణ, గోరంట్ల మధు, గోరంట్ల సర్పంచ్ సద్దల బాలకృష్ణ, బలరాం, వర్కూరు అయ్యప్ప, ముడుమల గుర్తి మల్లేష్, ఈశ్వరప్ప తదితరులున్నారు.


ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపిస్తున్న నూతన మండల కన్వీనర్లు

## పింఛన్ మంజూరుకై దివ్యాంగుడి వేడుకోలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పి బాల నరసింహుడు అనే వికలాంగుడు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు. గురువారం నరసింహుడు మాట్లాడుతూ రెండేళ్ళ క్రితం రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయినట్లు తెలిపారు. అప్పటి నుంచి తన జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నట్లు తెలిపారు. రెండు కాళ్లు లేక దాతల సహాయంతో వచ్చిన వీల్ ఛైర్‌లో తన ఇద్దరి కొడుకుల మీద ఆధారపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు అధికారుల చుట్టూ తిరిగినా పింఛన్ నేటికీ మంజూరు కాలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తనకు పించన్ మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



# పెరుగుతున్న మధుమేహ బాధితులు

**ః– కిమ్స్ హాస్పిటల్ హెచ్‌ఓడి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డా.సి గోపినాథ్ రెడ్డి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** మధుమేహ బాధితులు పెరుగుతున్నారని కిమ్స్ హాస్పిటల్ హెచ్‌ఓడి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డా.సి గోపినాథ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మధుమేళ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ 1991లో అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య, ప్రపంచ ఆరోగ్య సంస్థ చేత ఆరంభించబడిందన్నారు. ప్రతి ఏడాది నవంబరు 14న ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకుంటారన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 530మిలియన్లకు పైగా పెద్దవారు మధుమేహంతో బాధపడుతున్నారన్నారు. మధుమేహంపై అవగాహన, విద్య, సమానత్వం ద్వారా అందరికీ మధుమేహ సంరక్షణ అందించడమే ప్రధాన లక్ష్యమని, నియమిత స్క్రీనింగ్ చేయించుకోండి, అవగాహన పెంచండి, ఆరోగ్యకర అలవాట్లు అలవరుచుకుంటే మధుమేహ నియంత్రణ సాధ్యమవుతుందన్నారు.


డా.సి గోపినాథ్ రెడ్డి

# శిశు సంరక్షణకు కొత్త ఆరంభం

**ః– రైల్వే స్టేషన్‌లో ఊయల ఏర్పాటు**


ఊయలను ప్రారంభించిన ఈడి విజయ

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** ప్రత్యేక దత్తత కేంద్రం ఆద్వర్యంలో కర్నూలు రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఊయలను గురువారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారిక అధికారి పి విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా తమ వ్యక్తిగత సమస్యల వలన శిశువులను వద్దు అనుకునే పరిస్థితులు ఎదురైనా, వారిని రహదారి పక్కన కానీ, చెత్తకుప్పల్లో కానీ పారేయకుండా ఇలాంటి సురక్షితమైన ఊయలలో వదిలి వేయాలని తెలిపారు. శిశువులను ప్రమాదానికి గురికాకుండా రక్షించేందుకు, అలాగే వారి సంరక్షణను ప్రభుత్వ పర్యవేక్షణలో కొనసాగించేందుకు ఈ ఊయల ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డిఎంఓజి విజయ కుమార్, ఏఎస్ఐకె ప్రకాష్, రైల్వే సిబ్బంది, బాలల పరిరక్షణ అధికారి శారద, ప్రత్యేక దత్తత కేంద్రం మేనేజర్ మెహతాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో మహిళలకు పెద్దపీట..ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో మహిళలకు పెద్దపీట అని ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ అన్నారు. చెన్నంపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రామయ్య సతీమణికి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పదవి రావడంతో చెన్నంపల్లి గ్రామపంచాయతీకి చెందిన మాజీ జెడ్పీ ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి ల ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట అని అన్నారు. పదవులు పొందిన నాయకులంతా కార్యకర్తలతో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అందుకు తన సహకారం సంపూర్ణంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిన దేవేంద్ర, అక్బర్ బాషా, రామయ్య ,కోటేష్ గౌడు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను కలిసిన టిడిపి నేతలు

# ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం

**ః– కమీషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ ః** నగర ప్రజలు ఎదుర్కొంటున్న సూక్ష్మ సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా నగరపాలక సంస్థ పనిచేస్తుందని కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. ఇటీవల కాలంలో పునరుద్ధరించిన హెల్ప్ డెస్క్ విభాగం అద్భుత ఫలితాలు ఇస్తోందని చెప్పారు. పండుగలు, సెలవు దినాలతో సహా ప్రతిరోజు ఉదయం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు సేవలందిస్తున్న ఈ విభాగం మేనేజర్ చిన్నరాముడు పర్యవేక్షణలో ముగ్గురు సిబ్బందితో సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారి మరమత్తులు, ముళ్ల తొలగింపు, తాగునీటి సరఫరా వంటి అనేక చిన్న చిన్న సమస్యలను స్వీకరించి సత్వరమే పరిష్కరిస్తున్నామని కమీషనర్ వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని, చిన్న సమస్యలు పెద్దవిగా మారకముందే పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గడిచిన కాలంలో 148ఫిర్యాదులు స్వీకరించగా అందులో 94సమస్యలు పరిష్కరించామన్నారు. ప్రజలు ఏవైనా ఫిర్యాదులు, ఇబ్బందులు ఎదుర్కొంటే 08518-221847, వాట్సప్ 7422332299కు ఫిర్యాదు చేయవచ్చని కమీషనర్ సూచించారు.


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

సూర్య



APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలు

(గత వారం తరువాయి...)

అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో ప్రజలు తమ సమస్యలు, అవసరాలను తామే గుర్తించడం, వాటి పరిష్కారానికి అవసరమైన మార్గాలను ఎంచుకొనే స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా దేశంలో వినూత్న ఆలోచనలకు పునాదులు వేసినట్లయింది. అమెరికాకు చెందిన ఫోర్డ్ ఫౌండేషన్ సహకారంతో ప్రారంభించిన సాముదాయకాభివృద్ధి కార్యక్రమం గ్రామీణాభివృద్ధికి అత్యంత కీలకమైన వ్యవసాయాభివృద్ధి, నీటి పారుదల, పశు సంపద అభివృద్ధి, కుటీర పరిశ్రమల అభివృద్ధి, గృహ వసతి కల్పన, విద్య, ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేసేందుకుగాను జిల్లాను బ్లాకులుగా విభజించారు. ఒక్కొక్క బ్లాకులో లక్ష జనాభా కలిగిన దాదాపు వంద గ్రామాలు ఉంటాయి. ఒక్కొక్క బ్లాకుకు ఒక బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో (ప్రస్తుతమున్న మండల అభివృద్ధి అధికారికి సమానం) విస్తరణాధికారులను నియమించడం జరిగింది. ఈ అధికారులు గ్రామీణాభివృద్ధికి అవసరమైన ఆధునిక అభివృద్ధిదాయక విధానాల గురించి ప్రజలకు తెలియచేయడం జరుగుతుంది. దీనికిగాను పది గ్రామాలకు ఒకరు చొప్పున ఒక గ్రామ సేవకుని నియమించడం జరిగింది. వీరు ప్రజలతో కలిసి తిరుగుతూ నిపుణులకు ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించడం జరిగింది.

స్వల్ప వ్యవధిలో విస్తృత ప్రాంతంలో సామాజికాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు గాను 1953 అక్టోబర్ 2న జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టడం జరిగింది. ఒక విధంగా ఇది సాముదాయకాభివృద్ధి కార్యక్రమాన్ని దేశమంతటా విస్తరింపచేసేందుకు ఉద్దేశించిన పథకం అని చెప్పవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదంచేసే సేవా కార్యక్రమాలను చేపట్టారు. తద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడినిచ్చే వంగడాల వాడకం, నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వంటి పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రజలకు అందజేయడం జరిగింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమం, జాతీయ మరియు విస్తరణ సేవా కార్యక్రమం గ్రామీణాభివృద్ధికి దోహదపడేందుకు ప్రవేశపెట్టబడినప్పటికీ వివిధ కారణాల వల్ల వాస్తవంలో మాత్రం ఈ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోయాయి. ముఖ్యంగా స్థానిక ప్రజలు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, వాటి అమలులో భాగస్వాములు కాకపోతే అవి విజయవంతం కావని ఈ కార్యక్రమాల అనుభవాల వల్ల వెల్లడయ్యింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమం మరియు జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకుగాను తీసుకోవాల్సిన చర్యలను సూచించేదుకు గాను జాతీయ అభివృద్ధి మండలి (NDC) రూపొందించిన ప్రణాళికా విధాన కమిటీ సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం 1957లో బల్వంత్ రాయ్ మెహతా అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల అమలు తీరును, వాటి ప్రభావాన్ని అధ్యయనం చేసిన బల్వంత్ రాయ్ కమిటీ గ్రామీణాభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర అత్యంత కీలకమైనదని సిఫార్సు చేయడం జరిగింది.

సామాజిక సమస్యలను, బాధ్యతలను తాము ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థలు అధికారాలను చలాయిస్తూ వాటిని పర్యవేక్షించ గలిగే స్థాయి, అవకాశం ఉన్నప్పుడే సమాజ వికాస అభివృద్ధి కార్యక్రమాల వాస్తవిక లక్ష్యం నెరవేరుతుందని, అధికారం, బాధ్యత లేకుండా అభివృద్ధి ఒక్కటే ప్రగతిశీలమైంది కాదని అభిప్రాయపడిన బల్వంత్ రాయ్ మెహతా కమిటీ వికేంద్రీకరణ పరిపాలనా యంత్రాంగానికి అనగా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలను, వనరులను బదలాయించాలని సిఫార్సు చేయడం జరిగింది.

బల్వంత్ రాయ్ మెహతా కమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తూ "స్థానిక ఆసక్తులతో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలు ఏర్పడి స్థానిక అవసరాలను తీర్చే ఆర్థిక స్తోమతను వాటికి కలిగించగలిగినపుడే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని, జిల్లా ప్రణాళికా కమిటీలు, బ్లాక్ సలహా సంఘాల స్థానంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానాన్ని ప్రవేశపెట్టాలని పేర్కొనడం జరిగింది. బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సిఫార్సులను 1958లో జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించింది. అనంతరం 1959లో స్థానిక ప్రభుత్వాల కేంద్ర స్థాయి మండలిని పంచాయతీ రాజ్ పేరుతో ప్రారంభించి గ్రామీణ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు మార్గదర్శక సూత్రాలను రూపొందించడం జరిగింది. గ్రామీణ ప్రజలకు విస్తృత స్థాయిలో పరిపాలనా భాగస్వామ్యాన్ని కల్పించేందుకు, సేవలను విస్తృత పరిచేందుకు అవసరమైన పరిపాలనా యంత్రాంగాన్ని నిర్మించడమే పంచాయతీరాజ్ సంస్థల అంతిమ లక్ష్యం.




**పంచాయతీరాజ్ వ్యవస్థ ఆశయాలు:**

1. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.
2. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఆధారంగా పరిపాలనను అందించేందుకు అవసరమైన సంస్థలను రూపొందించడం.
3. సామాజిక, రాజకీయ మార్పుకు సాధనంగా పనిచేయటం.
4. స్థానిక స్థాయిలలో సమీకరణ ప్రక్రియలకు తోడ్పడటం.
5. అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి సంబంధిత ప్రాంతాలలో అమలుచేయడం వంటి ఆశయాల సాధనకుగాను పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటుచేశారు.

బల్వంత్ రాయ్‌మెహతా కమిటీ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫార్సు చేసినప్పటికీ అనేక రాష్ట్రాలలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా ఒకే అంచె, (జమ్మూ కాశ్మీర్), రెండు అంచెలు (పంజాబ్, ఒరిస్సా), నాలుగు అంచెలు (పశ్చిమ బెంగాల్), గిరిజన కౌన్సిల్స్ (నాగాలాండ్, మేఘాలయ) వంటి వేర్వేరు స్థాయిలు గల పంచాయితీరాజ్ వ్యవస్థలు నెలకొల్పబడ్డాయి.

దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పరిణామ క్రమంలోని మొదటి దశలో (1959-1966) దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో వివిధ అంచెలలో పంచాయితీ సంస్థలు ఏర్పాటు చేయబడగా, రెండవ దశలో (1967-1976), గ్రామీణాభివృద్ధికి వెన్నుముక అయిన వ్యవసాయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. దీనికిగాను సమగ్ర వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలుగా రూపొందించి గ్రామ స్థాయిలో అమలుచేయడం జరిగింది. మూడవ దశలో (1977-1991) పంచాయతీ రాజ్ సంస్థలలో సంస్థాగత సంస్కరణలు (Institutional Reforms) చేయబడ్డాయి. ఈ దశలోనే పంచాయతీరాజ్ వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి వాటిలోని లోపాలను సవరిస్తూ, నూతన మార్పులు చేపట్టే ఉద్దేశంతో 1977లో నాటి జనతా ప్రభుత్వం అశోక్ మెహతా అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీరాజ్ సంస్థల పనితీరును క్షుణ్ణంగా సమీక్షించి అనేక సిఫార్సులతో కూడిన నివేదికను 1978లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

ప్రణాళిక సంఘం 1985లో గ్రామీణాభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన పథకాల అమలుకు అవసరమైన పాలనా ఏర్పాట్లను సమీక్షించేందుకు గాను జి.వి.కె. రావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీ రాజ్ వ్యవస్థను పునరుద్ధరించి దానిని బలోపేతం చేయగలిగితే గ్రామీణాభివృద్ధి విజయవంతమవుతుందని సిఫార్సు చేయడం జరిగింది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రాముఖ్యతను గుర్తించిన ఈ కమిటీ రాష్ట్రస్థాయిలోని ప్రణాళికా విధానాలలో కొన్నింటిని జిల్లా ప్రణాళికా విభాగాలకు బదిలీ చేయాలని, జిల్లా అభివృద్ధి కమిషన్ అనే పదవిని కొత్తగా సృష్టించాలని, జిల్లా కలెక్టర్లు పంచాయతీరాజ్ అభివృద్ధి పాలనలో క్రియాశీల పాత్రను కల్పించాలని సిఫార్సు చేయడం జరిగింది.

ప్రజాస్వామ్యం మరియు గ్రామీణాభివృద్ధి కోసం పంచాయతీరాజ్ వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి తగిన సిఫార్సులను చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం 1986లో ఎల్.ఎమ్ సింఘ్వీ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీరాజ్ వ్యవస్థలకు రాజ్యాంగబద్ధత ఉండాలని, గ్రామస్థాయిలో న్యాయ పంచాయతీలను, గ్రామసభలను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీలకు అధిక నిధులివ్వాలని, పంచాయతీ ఎన్నికలు, వాటి రద్దు వివాదాల పరిష్కారానికి గాను ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేయడం జరిగింది.

నాల్గవదశలో (1992 నుండి) అత్యంత కీలకమైన 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించి దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటును తప్పనిసరిచేస్తూ వాటికి రాజ్యాంగ బద్ధతను కల్పించడం జరిగింది. 1991లో కేంద్ర ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టగా 1992 డిసెంబర్ 23న ఈ బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం తగినన్ని రాష్ట్రాల చట్టసభల ఆమోదం కూడా పొందిన తరువాత 1993 ఏప్రిల్ 24 నుండి 73వ రాజ్యాంగ సవరణ చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఈ సవరణను రాజ్యాంగంలోని 9వ భాగంలోని నిబంధన 243 కింద చేర్చడం జరిగింది. 243, 243ఎ నుండి 243ఓ వరకు గల 16 నిబంధనలలో పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన అన్ని అంశాలను స్పష్టంగా నిర్వచించడం జరిగింది.

73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 243జి నిబంధన ప్రకారం గ్రామ పంచాయతీల కోసం ప్రత్యేకంగా 11వ షెడ్యూల్ను ఏర్పాటుచేసి దీనిలో పంచాయతీలకు సంబంధించిన 29 అధికారాలు మరియు విధులను చేర్చడం జరిగింది. దీనిలో వ్యవసాయం, భూమి అభివృద్ధి, భూసంస్కరణలు మొదలు పేదరిక నిర్మూలన, కుటుంబ సంక్షేమం వంటి గ్రామీణాభివృద్ధికి తప్పనిసరిగా ఉపయోగపడే అంశాలను చేర్చడం భారతదేశ గ్రామీణాభివృద్ధి చరిత్రలో మరో మైలురాయి అని చెప్పవచ్చు.

ప్రజారోగ్యం - పారిశుద్ధ్యం

1.మానవ వనరుల అభివృద్ధి కార్యాచరణ కమిటీ సభ్యులను ప్రోత్సహించి ప్రజలలో ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం పట్ల అవగాహనను పెంపొందించాలి.
2. వీధుల వారి పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేసి గృహపారిశుద్ధ్యం వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం మరియు వినియోగం, క్లోరినేషన్ జరిపిన నీటి వాడకం వంటి అంశాలను ప్రచారం చేసి ప్రజలు వాటిని పాటించే విధంగా చేయాలి.
3.ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన సదస్సులను తరుచూ నిర్వహించడం
4. మురికి నీరును రోడ్లపైన వదులుట పై నిషేదం విధించుట
5. మురికి నీటి కాల్వలు జలదారుల పై కట్టడాలను నిషేధించడం
6. ప్రజారోగ్యానికి హాని కలిగించే యంత్రాలతో నడిచే కర్మాగారాల పై నియంత్రణ విధించడం, అవసరమైతే నిషేధించడం
7. కళేబరాల నిర్వహణకు లైసెన్సులిచ్చుట, నియంత్రించుట
8. మెదడువాపు వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం. దోమలను నిర్మూలించ దానికి క్రిమిసంహారక మందులను పిచికారి చేయడం
9. పందులను, కుక్కలను నియంత్రించడం
10. స్మశాన వాటికలను ఏర్పాటుచేయడం, ప్రైవేటు స్మశాన వాటికల రిజిస్ట్రేషన్ లైసెన్సివ్వడం, అధికారిక అనుమతి లేని స్థలాలలో ఖననాన్ని నిషేధించుట.



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

# డిజిటల్ విధానంలో పన్నుల చెల్లింపులు

**- డివిజనల్ పంచాయతీ అధికారి**



గొడెగనూరులో రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** ఇంటి పన్నులు, పన్నేతరముల వసూళ్ల చెల్లింపులు పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం డిజిటల్ పేమెంట్ విధానం అమలు చేసినట్లు నంద్యాల డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు తెలిపారు. గురువారం చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతి,మండలం లోని గొడెగనూరు సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయాల సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీల్లో భాగంగా ఇంటి పన్నులు, పన్నేతరములు చెల్లించేందుకు ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని అమలు చేసినట్లు చెప్పారు. అందులో భాగంగా పన్నులు, పన్నేతర వివరాలను సిబ్బంది ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డిజిటల్ పేమెంట్ ద్వారా గ్రామాల్లో ఉన్న ఇళ్లకు పన్ను విధించడం వసూళ్లు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు డిజిటల్ పేమెంట్ ద్వారా గృహ పన్నులు చెల్లించవచ్చన్నారు. డిజిటల్ పేమెంట్ ద్వారా పన్ను చెల్లించిన వెంటనే లబ్ధిదారులకు, అధికారులకు, ప్రభుత్వానికి మెసేజ్ వస్తుందన్నారు. ఇంటి పన్నులు, పన్నేతరములు పారదర్శకంగా నమోదు చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. అలాగే ప్రతి రోజు చెత్త సేకరణ చేపట్టాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. గొడెగనూరు సర్పంచ్ సంజీవరాయుడు, ఎంపీడీఓ తాహీర్‌హుసేన్,ఈఓతారకేశ్వరి,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, పంచాయతి సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ గుండం మల్లికార్జునస్వామి దేవస్థానం నందు కార్తీక కడసోమవారం సందర్భంగా శివచంద్రస్వామి ఆశిస్సులతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మెన్ సిద్ధేశ్వరప్ప తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వరప్రసాద్ నాగరాజు, అఖిల, హనుమంతరాయదొర, డాక్టర్ మురుగేష్ , డాక్టర్ ప్రియాంక, శ్రీనివాస రెడ్డి, డాక్టర్ అశోక్ ప్రవీన్, డాక్టర్ ప్రభాత్, డాక్టర్ పరమేశ్వరరెడ్డి, డాక్టర్ మౌనిక పాటిల్, డాక్టర్ శరణప్ప తదితర వైద్యులు ఈ వైద్యశిబిరానికి హాజరవుతున్నారని అన్ని రకాల వ్యాధులను ఈ వైద్య శిబిరంలో చూపించుకోవచ్చునని తెలిపారు. అలాగే ఇక్కడికి వచ్చిన వారికి మందులను కూడా అపోలో ఫార్మసి మరియు కార్తీక్ మెడికల్ ఏజెన్సీ రాయచుర్ వారు ఉచితంగా అందజేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# లింగ వివక్షను నిర్మూలిద్దాం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** లింగ వివక్షను నిర్మూలిద్మాని జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె.ఎస్.ఎస్ బ్రహ్మాందాచారి అన్నారు. గురువారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని చెరువుపల్లె , అంగన్‌వాడి సెంటర్ నందు లింగ వివక్షపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ వివక్షను విడనాడాలని వివక్ష వల్ల కలిగే నష్టాలను వివరించారు. లింగ వివక్షకు పాల్పడటం చట్టరిత్యా నేరమని మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలని ఆడపిల్లలకు విద్యా , ఉద్యోగాల్లో ఆడపిల్లలకు రిజర్వేషన్లు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు , చిన్న పిల్లల తల్లులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ రాజేశ్వరీ, పలుకూరు కరెంటు రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయురాలు దీపిక, అంగన్‌వాడి టీచర్లు రాజేశ్వరీ, గర్భిణీలు పాల్గొన్నారు.



బహుమతి ప్రదానం చేస్తున్న బ్రహ్మానందాచారి

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు కపిలా పథకం–2 మంజూరు




కళాశాల సమావేశ భవనంలో అధ్యాపకులతో సమీక్ష చేస్తున్న ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల మరో మైలురాయిని సాధించిందని దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యాసంస్థల్లో మేధో సంపత్తి హక్కుల అవగాహన, ఆవిష్కరణలను ప్రోత్సహించే కపిలా పథకం–2 కింద 30పేటేంట్లకు ఆమోదం లభించిందని ప్రిన్సిపాల్ ఎల్ వి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం కపిలా పథకం –2 సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈపథకాన్ని భారత ప్రభుత్వం విద్యామంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, ఏఐసిటిఈ సంయుక్తంగా ప్రారంభించింది. దీని ప్రధాన ఉద్దేశం విద్యార్థులు, అధ్యాపకుల్లో పేటెంట్ అవగాహన కల్పించడం ఆవిష్కరణలను రక్షించడం, వాటిని వాణిజ్యకరించే దిశగా ప్రోత్సహించడం, పథకం కింద పేటెంట్ దాఖలు ప్రక్రియకు అవసరమైన ఆర్థిక సాయం, శిక్షణ సాంకేతిక మార్గదర్శకత్వం అందించబడుతుందన్నారు. ఈపథకం కింద వివిధ విభాగాల నుంచి 30పేటెంట్ ప్రతిపాదనలు విజయవంతంగా దాఖలు చేసి ఆమోదం పొందిందన్నారు. ఈవిశిష్ట సాధనకు డీన్ డాక్టర్ సౌమ్య, కపిలా కో ఆర్డినేటర్ శర్మిలాదేవితో పాటు అన్ని విభాగాధిపతుల, ఐపీఆర్ బృంద సభ్యులు అభినందించారు.

# రైతులకు 21 నుంచి సాగు నీరు విడుదల చేయాలి

**-తీర్మాణం చేసుకున్న సాగునీటి సంఘం సభ్యులు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టు కింద రబీలో సాగు చేసుకుంటున్న ఆయకట్టు రైతులకు ఈ నెల 21వ తేది నుంచి సాగు నీరు విడుదల చేయాలని జీడీపీ ఆయకట్టు రైతుల సాగునీటి సంఘం సభ్యులు తీర్మాణం చేశారు. గురువారం గాజులదిన్నె ప్రాజెక్టు కార్యాలయం నందు సాగునీటి సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ఇరిగేషన్ డీఈ సబ్బరాయుడు, ఏఈ మహుమ్మద్ ఆలీ, జీడీపీ ఆయకట్టు సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున గౌడ్ హజరయ్యారు. ప్రాజెక్టులో ఎన్ని టీఎంసీల నీరు ఉన్నాయి. ఎన్ని ఎకరాలకు ఈ ఏడాది సాగు నీరు అందిస్తారు. కుడికాలువ కింద ఎంతసాగు చేయాలి. ఎడవ కాలువ కింద ఎంత సాగు చేయాలి అని అధికారులు సాగునీటి సంఘం సభ్యులు చర్చలు కొనసాగించారు. సాగునీరు పంటలు పూర్తిగా చేతికి అందే వరకు సాగునీటి విడుదల చేయాలని సాగునీటి సంఘం సభ్యులు కోరారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 3.9 టీఎంసీ నీరు ఉందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో నీరు సంవృద్ధి గా ఉందని నీటికి ఎలాంట ఇబ్బంది లేదని అధికారులు తెలిపారు.



జీడీపీ సాగునీటి సంఘం సమావేశంలో మాట్లాడుతున్న డీఈ సుబ్బరాయుడు

# నేటి నుండి 58వ గ్రంథాలయ వారోత్సవాలు



మాట్లాడుతున్న గ్రంథాలయాధికారి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఓర్వకల్లులో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు గ్రంథాలయాధికారి డి.హనుమే నాయక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో వారం రోజుల పాటు ప్రదర్శనలు, వ్యాసరచన, ఆటల తదితర పోటీలు జరుగుతాయని తెలిపారు. 14న ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట, 17న స్వాతంత్ర్య పోరాటాలు, స్వాతంత్ర్య సమరయోధుల ప్రసంగాలు, 18న క్విజ్ పోటీలు, 19న మహిళా సాధికారతపై చర్చ 20న అక్షరాస్యత దినోత్సవం, ముగింపు వేడుకలు జరుగుతాయని తెలిపారు. ఈ వారోత్సవాలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# నేటి నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**-గ్రంథాలయ అధికారి అఖిల బేగం**



గ్రంథాలయ అధికారి అఖిల బేగం

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** నేటినుండి 58వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి అఖిల బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 14వ తేదీనుండి నవంబర్ 20వ తేదివరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని ఆమెతెలిపారు 14-1125వ తేదీ శుక్రవారం బాలల దినోత్సవం ప్రారంభ వేడుకలు 15-11-25వ తేదీ శనివారం పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యలపై అవగాహనా, పుస్తక పఠనం ప్రాముఖ్యత, 16-11-2025వతేదీ ఆదివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్, ఎస్ ఆర్ రంగనాథన్, శ్రీ పాతూరి నాగభూషణం, ఐ ఎన్ జి వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరించుట స్వాతంత్ర సమరయోధులపై వక్తల ప్రసంగం, 27-11-2025వ తేదీ సోమవారం మన రాష్ట్రములోన స్వాతంత్ర పోరాటం పై ప్రముఖుల మరియు స్థానిక స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు, 18-11-2025వ తేదీమంగళవారం స్వాతంత్ర ఉద్యమంపై విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ, క్విజ్ మరియు క్రిడల పోటీలు, 19-11-2025వ తేదీ బుధవారం మహిళా దినోత్సవం మహిళా సాధికారత పై చర్య, 20-11-2025వ తేదీ గురువారం అక్షరాష్యత దినోత్సవం, డిజిటల్ లైబ్రరీల వినియోగంపై ధోరణి స్వీయపఠనము (వి లవ్ రీడింగ్ ) అను గౌరవప్రదమైన కార్యక్రమం నిర్వహించుట మరియు జాతీయ గ్రంథాలయ వారోత్సవల ముగింపు వేడుకలు ఉంటాయని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి అఖిల బేగం పాల్గొన్నారు .

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి..

**ముని్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్**



వాలంటీర్లకు పుస్తకాలు అందిస్తున్న మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** సమాజంలోని ప్రతి ఒక్కరికి జీవితకాల అభ్యసన కల్పించేందుకు, ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని డోన్ మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా స్పెషల్ అధికారి శ్రీనివాసు ఆధ్వర్యంలో వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని నిరక్షరాస్యులను గుర్తించి ప్రతి రోజు సాయంత్రం ఒక గంటపాటు వారికి చదువు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్, నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి, స్పెషల్ అధికారి శ్రీనివాసులు, ఉల్లాస్–అక్షర ఆంధ్ర సూపర్‌వైజర్ ఫయాజ్, మెప్మా సిఎంఎం సుజాత, సిఓ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు



గ్రంథాలయ అధికారిణీ తోటమ్మ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఈనెల 14వ తేది శుక్రవారం నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని వెల్దుర్తి గ్రంథాలయంలో ఈనెల 14వ తేది గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం, బాలల దినోత్సవం, 15వ పుస్తక ప్రదర్శన, 17, 18వ తేదిలలో గ్రంథాలయంపై విద్యార్థులకు ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్దుర్తి గ్రంథాలయ అధికారిణీ తోటమ్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20వ తేది వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, యువకులు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్ పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 18 మంది వాహనదారులకు ఎమ్మిగనూరు జేఎఫ్ సీఎం జడ్జి ముందు హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.1 లక్ష 80 వేలు జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్న గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటోలో పరిమితి మించి ప్రయాణికులకు ఎక్కించుకున్న 12 మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఎవరైనాగానీ మద్యం సేవించి వాహనాలు నడిపితే మాత్రం చర్యలు తప్పమన్నారు.

సూర్య
శుక్రవారం। 14 నవంబరు 2025

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**– మంత్రి ఎన్ఎండీ ఫరూక్**



వినతులను స్వీకరిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకొని వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మంత్రి ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. తక్షణమే ఆయా సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

# బ్రోతల్ కేసులో ఏడుమంది అరెస్ట్, రిమాండ్

**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** నగరంలో 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉల్చాల రోడ్డులోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో బుధవారం దాడి చేసి విటులు, నిర్వాహకులు, బాధితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు 4వ పట్టణ పోలీసులు తెలిపారు. వీరిని గురువారం వ్యబిచార కార్యకలాపాలలో పాల్గొన్న ఏడుగురు నింధితులకు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి ముందు గురువారం హాజరు పరచగా జడ్జి 14రోజుల రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో నింధితులను పంచలింగాల జైలుకు తరలించినట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఎస్ డి ఆర్ విద్యార్థినికి రజత పతకం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఎస్‌డి ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని సాయి చైత్ర రజత పతకం సాధించినట్లు ఎస్ డి ఆర్ ఆకాంక్ష కళాశాల చైర్మన్ శనివారపు కొండారెడ్డి తెలిపారు. నవంబర్ 10 మరియు 11వ తేదీలలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఎస్ డి ఆర్ అకాంక్ష జూనియర్ కళాశాల విద్యార్థిని సాయి చైత్ర జట్టు విభాగంలో రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించారు. ఈ విజయంపై కళాశాల చైర్మన్ మరియు ఎస్ డి ఆర్ అధ్యాపక బృందం సాయి చైత్రకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి చైత్ర మాట్లాడుతూ ఈ విజయం సాధించడం తమ చైర్మన్ ప్రోత్సాహం మరియు మేనేజ్మెంట్ అందించిన ప్రోత్సాహంతో సాధ్యమైందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కూడా ఆమె విజయంపై సం తోషం వ్యక్తం చేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దారి ఇలా.. వెళ్ళేదెలా?

**-4 మీటర్ల బ్రిడ్జి దాటడానికి 30 కిలోమీటర్లు తిరిగి రావాల్సిందే**
**-సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న రైతులు**

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో నిర్మాణం చేపట్టిన 340 సి పాములపాడు నుండి చెలిమిళ్ళ, లింగాల, కొత్తపల్లి, శివపురం, కొలనుభారతి, సంగమేశ్వరం, ఈ దారి గుండా వెళ్తే దాదాపు 30 కిలోమీటర్లు తగ్గుతుంది అయితే ఈ నిర్మాణంలో అండర్పాస్ వంతెన చిన్నగా ఉండడంతో వ్యవసాయానికి సంబంధించిన వరి కోత, మొక్కజొన్న, యంత్రాలు వంతెన దాటాలంటే పాములపాడు నుండి ఆత్మకూరు వెళ్లి దుద్యాల, చెలిమిళ్ళ నుండి రావాల్సిందే దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అండర్పాస్ వంతెన నిర్మాణం చేపడుతున్నప్పుడే అడ్డకులు చెప్పిన కాంట్రాక్టర్లు మాత్రం పట్టించుకోకుండా నిర్మాణం చేపట్టారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రోడ్డుకు అటువైపు కోత మిషన్లు వెళ్లాలంటే 30 కిలోమీటర్లు తిరిగి రావాలంటే ఆ డబ్బులు అంతా రైతులపైనే వసూలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రత్యామ్నాయంగా రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని రైతుల కోరుతున్నారు.




# శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్న శ్రీశైల జగద్గురు పీఠాధిపతి


స్వామీజీకి స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు, అధికారులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైల శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 డా.చెన్న సిద్ధరామ పండితారాధ్యా శివాచార్య మహాస్వామీజీ గురువారం దర్శించుకున్నారు. మల్లన్న దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు విచ్చేసిన మహా స్వామీజీకి ఈవో శ్రీనివాసరావు,అధికారులు,అలయఅర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

**జగద్గురు పీఠాధిపతి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే బుడ్డా :** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ చెన్నసిద్ధరామపండితారాధ్య మహా స్వామీజీ ఆశీస్సులు పొందారు. భక్తుల సౌకర్యార్థం శ్రీశైలంలో జగద్గురు పీఠానికి దేవస్థానం తరఫున భూమిని కేటాయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం స్వామీజీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, ఆశీస్సులు అందజేశారు.

# కుందూనది పాత వంతెన పునరుద్ధరణకు చర్యలు


కుందూనది పాతవంతెనను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కార్తీక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కుందూనది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పునరు ద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణం లోని పాత కుందూనది వంతెన ప్రస్తుత స్థితిని జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో విశ్వనాథ్, మున్సిపల్ కమిష నర్ శేషన్నలతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడు తూ కుందూనది పాతవంతెన శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికే నూతన వంతెన నిర్మాణాని కి భూసేకరణ నిధులు విడుదల చేసిందన్నారు. కొత్త వంతెన పూర్తవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని అంతవరకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పాత వంతెనను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వంతెన సామర్థ్యాన్ని పెంచేందుకు బిటి లేయర్ వేసి వంతెనకు ఇరువైపులా ఇనుప రైలింగులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పనులు వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలికంగా పాఠశాల బస్సులు, అంబులెన్స్‌లు, కార్లు, ద్విచక్ర వాహనాలు, రైతుల ట్రాక్టర్లు మాత్రమే ఈ వంతెన మీద వెళ్లేలా అనుమతిస్తామన్నారు. భారీ వాహనాలను మళ్లించే చర్యలు ఇప్పటికే ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ప్రభుత్వ కార్యాలయ అవసరమైన కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం కోసం ఆ స్థలాలను ఉపయోగించే అవకాశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండా రెప రెపలాడాలి

**– ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**
**– పండుగ లా టిడిపి పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారం**
**– కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి సైనికులు**
**– ఏడాదిన్నరలో రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు**


ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటి జెండా రెప రెపలాడేలా ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రమాణస్వీకారం చేయించారు. ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి , మాజి మంత్రి బుడ్డా వెంగళరెడ్డి, మాజి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రమాణస్వీకారం కార్యక్రమంతో పండుగ వాతావరణం నెలకొనింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే విలువలు, విశ్వసనీయత, క్రమ శిక్షణకు మారుపేరని, కార్యకర్తల కృషి వల్లే నాలుగు దశాబ్దాలుగా తెలుగు ప్రజలకు సేవ చేసే అదృష్టం పార్టీకి దక్కిందన్నారు. కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానంతో గౌరవించిన ఘనత ఒక్క టిడిపిదేనని అన్నారు. నూతనంగా ఎంపిక కాబడిన కమిటీల సభ్యులు నూతన ఉత్సాహంతో గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలపడేలా కృషి చేయాలని , స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయఢంకా మోగించేలా సైనికుల్లా పనిచేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం మాదిరిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ నిలబడకుండా ప్రతిపక్షాల నాయకులను అడ్డుకోవడం కూటమి ప్రభుత్వంలో ఉండవని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలకు వెళ్తామన్నారు. ఏడాదిన్నర కాలంలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేసే మంచి పనులు, అభివృద్ధిని ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తు వైకాప చేసే దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కె సి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగా రెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, మహానంది ఎంపిపి బుడ్డా రెడ్డి యశ్వస్విని, మార్కెట్‌యార్డు చైర్మన్ కృష్ణారెడ్డి, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ తల్లిదండ్రుల బాధ్యతనే – ఎస్పీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మైనర్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని, వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు, సంరక్షకులే బాధ్యత వహించాలని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అన్నారు. మైనర్ డ్రైవింగ్‌తో ప్రమాదాలను అరికట్టడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహణ కల్పించాలన్న ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రతి ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లల్లో, ప్రధాన జంక్షన్లు, స్కూల్ జోన్లు, నివాస ప్రాంతాల్లో ఈ డ్రైవ్‌ను నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు, తేలికపాటి మోటార్ వాహనాలు నడుపుతున్న రైడర్లను, మైనర్ డ్రైవర్లను గుర్తించడంపై దృష్టి సారించారు. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ 12వ తేదీ వరకు రూ.30.35 లక్షల జరిమానాలతో పాటు 607 కేసులు నమోదు చేశారు. మైనర్ డ్రైవింగ్‌పై తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా విధించారు. మోటార్ వాహన చట్టం ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేసి పట్టుబడితే రూ.5 వేలు జరిమానా ఉంటుందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు, ప్రజల రక్షణ కోసమే ఈ మైనర్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.


ఎస్పీ సునీల్ షెరాన్